నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 14 ఆగస్టు 2023



సేంద్రీయ ఉత్పత్తుల మేళా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో బాలవికాస ఆధ్వర్యంలో ఆదివారం సేంద్రియ ఉత్పత్తుల మేళా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ చీఫ్‌విఫ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ సేంద్రియ ఆహార ఉత్పత్తుల పై నగర ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మూడు రోజుల పాటు సేంద్రియ ఉత్పత్తుల మేళా ఏర్పాటు చేసిన బాల వికాస్ స్వచంద సంస్థ నిర్వాహకులను అభినందించారు. ప్రజలు ఫెస్టిసైడ్స్‌తో పండించిన ఆహార ఉత్పత్తులకు అలవాటు పడి రోగాల భారిన పడకుండా సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులు కొనుగోలు చేయాలన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని, రైతులను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాల వికాస విజ్ఞప్తి మేరకు నగరంలో స్టాల్స్ ఏర్పాటుకు కృషి చేస్తామయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా, స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్,మాజీ కూడా డైరెక్టర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ భావం పెంపొందేలా...

మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు సినిమా థియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ 2022లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా గాంధీ చిత్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లా విద్యార్థులు వీక్షించినట్టు గుర్తు చేశారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చినట్టు చెప్పారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లి దండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందపి అన్నారు. నేడు(14 వ తేదీ) ఉదయం 8గంటల నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15న ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని, 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1.30గంట వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని కలెక్టర్ సూచించారు.



పంద్రాగస్టు భద్రత ఏర్పాట్లను ఎసీప పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత ఏర్పాట్లను ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యలు చేపట్టాలని పోలిస్ అధికారులకు సూచించారు. అంతకుముందు సాయుధ బలగాల పరేడ్ సాధనను పరిశీలించిచారు. వేడుకలు జరిగే ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ వి శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, సీఐలు వేణు చందర్, శ్రీకాంత్, రత్నం పాల్గొన్నారు.



సర్వం కోల్పోయిన బీక్యా కుటుంబానికి
రూ.22 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల వరదల్లో సర్వస్వం కోల్పోయిన లాకావత్ బీక్యా కుటుం బానికి బంజారా ఉద్యోగ, కుల సంఘం తరపున 22వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఇటీవల మొద్దుల గూడెం గ్రామంలో ఇల్లు దగ్ధం అయిన ఇస్లావత్ బుజ్జమ్మ కుటుంబానికి రూ.10000 విలువ చేసే కొత్త గ్యాస్ సిలిండర్, నిత్యావసర వస్తువులు అందజేశారు. మొన్నటి వరదల్లో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి చేయూతను ఇవ్వడం కోసం పలువురు విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అందించారు. ప్రభుత్వం కూడా వారిని ఆదుకావాలని కుల సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సక్రునాయక్, లావుడ్యా మున్నా, బాబురావు, రాజన్న దేవా నాయక్, సుమలత, మోహన్ రాతోడ్,పన్నం, ఇరు నాయక్, నర్సింహ, బద్రమ్మా, తెజ్యా, నవీన్, పిరమ్మ, రాజేందర్, ఉమేష్, సూర్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ బీఆర్‌ఎస్‌లో వ్యూహాత్మక మౌనం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఒకవైపు సొంత పార్టీలోనే ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తలనొప్పిగా పరిణమించగా, మరోవైపు కుటుంబంలోనే సొంత కుమార్తె వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. ఇదిలావుంటే తాజాగా రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరు తెరపైకి రావడం మరింత సమస్యాత్మకంగా మారింది. ప్రధానంగా 'ముత్తిరెడ్డి'కి 'పోచంపల్లి' నుండే తీవ్ర పోటీ వుందనేది బహిరంగరహస్యమే. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా స్థానిక నాయకత్వాన్ని తనకు దగ్గర చేసుకోవడం గమనార్హం. పెద్ద సంఖ్యలో ఇప్పటికే మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో మరికొన్నింటిని పంపిణీకి రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఇదిలావుంటే 'పోచంపల్లి'కి దగ్గరైన నేతలెవరూ 'ముత్తిరెడ్డి' కార్యక్రమాలకు హాజరు కాకపోవడం గమనార్హం. దీంతో ఈ విషయమై 'పోచంపల్లి'పై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో 'పోచంపల్లి' వ్యూహాత్మక మౌనం వహిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

జనగామ నియోజకవర్గం బీఆర్‌ఎస్‌లో ఆసక్తికరమైన



పరిణామాలు జరుగుతున్నాయి. త్వరలో బీఆర్‌ఎస్ అభ్యర్థుల తొలిజాబితా ప్రకటిస్తారని ప్రచారం జరుగుతుండడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ నెలకొంది. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ప్రధానంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో తీవ్ర పోటీ నెలకొంది. 'పోచంపల్లి' స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉండడంతో సహజంగానే నియోజకవర్గంలోని జడ్పీటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లతో సన్నిహిత సంబంధాలుండడం ఆయనకు కలిసొచ్చింది. ఇప్పటికే ఆయన పలు సేవా కార్యక్రమాలను నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించి కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కుట్టుమిషన్ కేంద్రాలను ప్రారంభించి పెద్ద సంఖ్యలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో



'పోచంపల్లి' శిబిరానికి చేరిన నియోజకవర్గ నేతలెవరూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో 'పోచంపల్లి'పై 'ముత్తిరెడ్డి' సీఎం కేసీఆర్‌కు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో 'పోచంపల్లి' వ్యూహాత్మక మౌనం దాల్చినట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

సేవా కార్యక్రమాలు ముమ్మరం..

కొంత సమయం తరువాత 'పోచంపల్లి' అనుచరులు పెద్ద ఎత్తున కుట్టు మిషన్లను పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. జనగామ నియోజకవర్గం బిఆర్‌ఎస్‌లో గత కొన్ని నెలలుగా ఈ పరిణామాలు చకచకా జరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో అకస్మాత్తుగా జనగామలో రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతుండడం గమనార్హం. 'పల్లా' పేరు తొలుత వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినిపించింది. తాజాగా జనగామ నియోజకవర్గంలో వినిపిస్తుంది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్సీలు 'పల్లా', 'పోచంపల్లి' ఇద్దరూ సన్నిహితులే కావడం గమనార్హం. ఈ క్రమంలో ఆ ఇద్దరూ నేతలు పైనుంచి ఆదేశాలు లేకుండా ఎవరూ ఏమి చేయరనే ప్రచారం జరుగుతుంది. దీంతో రంగంలో 'పోచంపల్లి'నే వుంటారన్న విశ్వాసం ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతుంది.

'ముత్తిరెడ్డి'కి సమ్మెట పోటు

అటు పార్టీలో, ఇటు కుటుంబంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సమ్మెట పోట్లు తప్పడం లేదు. సొంత కుమార్తెనే 'ముత్తిరెడ్డి'పై భూ కబ్జా ఆరోపణలు చేయడం ఆయనకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. కుమార్తె బహిరంగంగా ఆరోపణలు చేయడంతో 'ముత్తిరెడ్డి' కంటతడి పెట్టిన విషయం విదితమే. కుటుంబంలోనే సమస్యలను ఎదుర్కొంటున్న 'ముత్తిరెడ్డి'కి పార్టీలోనూ ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉంటే బీఆర్‌ఎస్ టికెట్‌ను మండల శ్రీరాములు, నాగపురి కిరణ్ వంటి నేతలు కూడా ఆశిస్తుండడం గమనార్హం. ఏదేమైనా 'ముత్తిరెడ్డి'కి ప్రధాన పోటీదారుగా 'పోచంపల్లి' వుండడం సమస్యాత్మకంగా మారింది.

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎమ్మెల్యే గండ్ర గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని, ఇందులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు కస్తూరిబా గాంధీ పాఠశాలలో రూ.20.5 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి విద్యార్థికి కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం కోసం నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రతి ఒక్కరూ కష్టపడి, సంకల్పంతో చదువు కొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం ఇంటి మీద ధ్యాస లేకుండా ఇంటిని మరిపించే విధంగా వంటకాలు వండి పిల్లలకు పెడుతున్నదని అన్నారు. భూపాలపల్లి రాష్ట్రంలోనే అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో ముందు వరుసలో ఉందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి. జయ వసంత లక్ష్మి, స్థానిక కౌన్సిలర్లు ఆకు దారి మమత రాయమల్లు, బద్ది సమ్మయ్య, శిరుప అనిల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా స్థాయి ప్రజా ప్రతిని ధులు, నాయకులు,కార్యకర్తలు,విద్యార్థినులు,అధ్యాపక బందం తదితరులు పాల్గొన్నారు.



ప్రజారోగ్యమే ప్రభుత్వం లక్ష్యం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణం లో దాదాపు రూ. 2.62 లక్షలతో 6 ఇంక్లైన్ మార్గంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణంకు శంకుస్థాపన, జంగేడు 14,2,1 వార్డు ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వైద్య రంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించిన గర్భిణీలకు కేసీఆర్ కిట్టుతో పాటు నగదు అందజేసి వారిని ఆదుకుంటున్నట్టు గుర్తు చేశారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ సిటీ రైలులో పొగలు..

10 నిమిషాలు ఆలస్యం..

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ వద్ద ఆదివారం ఉదయం ట్రైన్ బ్రేక్ లోపం కారణంగా గుంటూరు ఇంటర్ సిటీ రైలు సర్వేసుకు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్ళే ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ రైలులో ఓ బోగీలో పొగలు వెలువడ్డాయి. సిబ్బంది అప్రమత్తమై వెంటనే మరమ్మతులు జరిపి, ఖాజీపేట జంక్షన్‌కు పంపించారు. పది నిమిషాల వ్యవధిలో పురుద్ధరించరించడంతో, ప్రయాణీకులు ఏలాంటి ఇబ్బంది కలగలేదని, బ్రేక్ వేసే తరుణంలో ఇబ్బంది కల్గిందని, తద్వారా రైళ్ల సర్వీసులకు కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తలేదని రైల్వే అధికారులు తెలిపారు.

మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ఊర్వశి, ఆనంద్ సినిమా థియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించామన్నారు. నేడు ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలన్నారు.

సాటి మనుషులుగా సహకరిద్దాం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



నవతెలంగాణ-ములుగు

సాటి మనుషులుగా కష్టాలలో ఉన్న తోటివారికి సాయం చేసి సహకరిద్దామని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం మొత్తం వరదలకు ఇండ్లు కూలిపోయి అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగింది. కట్టు బట్టలతో మిగిలిపోయారు. ఆదివారం కొండాయి గ్రామానికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ వెళ్ళారు. బాధితుల గోడును విన్న తస్లీమా చలించిపోయారు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 160 వరద బాధితులకు సామగ్రి బిందెలు, బకెట్లు,జగ్గులు,దోమతెరలు తదితర సామగ్రిని అందించి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా సహృదయాన్ని చాటుకున్నారు.అకాల విపత్తుతో ఈ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారికి జరిగిన నష్టాన్ని తీర్చలేపోవచ్చుని, కానీ సాటి మనుషులుగా కష్టాలలో ఉన్న తోటి వారికి సాయం అందించి భరోసా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, పోలిస్‌సు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన బాధితులు అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందిన తరువాత సహాయం కోసం స్థానిక నాయకులు బీఆర్‌ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. గొడిసెల దేవేందర్‌కు రూ.30000, బండం పుష్పలతకు రూ.16000, ముల్కల రాజమ్మకు రూ.12000 విలువైన చెక్కులు ఆదివారం జెడ్పీ చైర్మన్‌లు జక్కు శ్రీ హర్షిని రాకేష్, పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వైస్ ఎంపీపీ బండం పుష్పలతలక్ష్మారెడ్డి, సర్పంచ్ ఒడేటి పద్మ రవీందర్ రెడ్డి, గ్రామ కమిటీ వెన్నపురెడ్డి భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ మడక శ్రీలత తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మడక బాపురెడ్డి, వెమునురి రవీందర్ రెడ్డి, పిప్పిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన తీజ్ సంబరాలు...

పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ హరిప్రియ

నవతెలంగాణ-బయ్యారం

గిరిజన లంబాడీల ఆచార సాంప్రదాయ పండుగ తీజ్ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గుతండా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన తీజ్ ఉత్సవ వేడుక ల్లో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్, మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ బిందునాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో తమ సంస్కతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఏటా తీజ్ ఉత్సాహలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని అన్నారు. బంజారా సంస్కతికి ప్రతీక తీజ్ పండుగ అన్నారు. గిరిజన లంబాడి సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంస్కృతికి నిలువుటద్దం తీజ్

మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ కష్టాపురం, సంతూలాల్ పోడ్ తండా గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన తీజ్ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరంయ కనకయ్యకు ఉపసర్పంచ్ పాండు రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో యువత స్వాగతం పలికారు. గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తూ గ్రామంలో సందడి చేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ కనకయ్య ప్రసంగించారు. తీజ్ వేడుకకు గ్రామ యువత సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అనంతరం తీజ్ వేడుకకు రూ.12,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడిగ వజ్జయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాండురాజు, నాయకులు బానోత్ రాంబాబు, ఏల్లంకి రమేష్, ఆలెం బిక్షం, భూక్యా శ్రీను, దేవదాస్, భూక్యా సుమన్, బిజ్జా నరేష్, సునావత్ కిషన్, ఆలెం రాము, సునావత్ భీముడు, పాయం కార్తీక్, పూసం రమేష్, బానోత్ శారద, నాగార్జున, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



చెరువు నిండా నీళ్లున్నా... ఎండిపోతున్న నార్లు

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు నిండా నీళ్ల ఉన్నాయి అయినా నార్లు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న చందంగా నిండా నీళ్లు ఉన్నా నాట్లు వేసుకోలేని దుస్థితి నెలకొందని బాధిత రైతులు వాపోతున్నారు. ఇందుకు ఇది మండల వ్యాప్తంగా లక్నవరం చెరువు కింద కాలువలకు గండ్లు పడిన దుస్థితే నిదర్శనం.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువలకు భారీగా గండ్లు పడగా పాలకులు పూడ్చలేదు. దీంతో రైతులు తలా కాస్త డబ్బులు పోగు చేసి గండ్లు పూడ్చినా లాభం లేకుండా పోతోంది. దాదాపు 10 వేల ఎకరాల్లో కనీసం ఇప్పటివరకు 5వేల ఎకరాలు కూడా నాట్లు వేయలేని పరిస్థితి ఉంది. నారు ఎదుగుదల కూడా ఇప్పటికీ నెల 15 రోజుల నుండి రెండు నెలల వరకు ఉంది. ముదిరిన నార్లు నాట్లు వేసినా దిగుబడులు ఆశించిన స్థాయిలో రావని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రైతులు ఎరువులు, పురుగు మందులను ముం దస్తుగా తెచ్చుకుని



నుడు ఏమి చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. దుంపెల్లిగూడెం, బూసాపురం రంగాపురం ప్రాంతాల్లో 70శాతం నాటు వేశారు. మిగతా ప్రాంతాల్లో ఎక్కడ 10శాతం కూడా నాట్లు వేయలేదు. యాసంగి చూసుకుందామంటే చెరువులో నీరు నిలువ ఉండదని, లీకేజీల రూపంలో పోతుందని, వర్షాకాలంలో పంట పండించుకోలేమని వాపోతున్నారు. ఇది ప్రస్తుతం లక్నవరం ఆయకట్టు రైతులు దుస్థితి. పరిస్థితుల్లో ఇప్పటికే కూలీలు పని దొరకడం లేదని, చాలామంది పట్టణాలకు వలస వెళ్లిపోయిన దుస్థితి నెలకొంది. యుద్ధ ప్రాతి పదికన గండ్లు పూడ్చి వేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేయట్లేదు. నేటికి వర్షాలు పోయి 20 రోజులైనా 163వ జాతీయ రహదారిపై గుండ్ల వాగు వంతెనను పట్టించుకున్న పాపాన పోలేదు.

గండ్లను పూడ్చి సాగు నీరందించాలి

వరద బాధితులను వరద నష్టాన్ని పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలువగడ్లను వెంటనే పూర్తిచేసి సాగునీరు అందించాలి. నాట్లు వేసుకునేందుకు సహకరించాలి. రైతన్నను ఆదుకోలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటే. అధికారులు మొద్దు నిద్ర వీడి కాలువ గండ్లపై దృష్టి పెడితే వర్షాకాలం నాట్లు వేసుకొని పంట తీస్తాం. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోతే రైతులకు ఆత్మహత్యలు తప్పవు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. పరిస్థితిని చెక్కబెట్టేందుకు పాలకులు ముందుకు రావాలి.

-భూక్య లచ్చిరాం పాపాయిపల్లి

మోరంచపల్లి వరద బాధితులకు కేటీపీపీ ఉద్యోగుల చేయూత

300 కుటుంబాలకు ప్రతి ఇంటికి రూ.2 వేల చొప్పున పంపిణీ

నవతెలంగాణ-గణపురం

గత నెల భారీ వర్షాలతో అతలాకుతలమైన మోరంచ పల్లి వరద బాధిత కుటుంబాలకు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి ఇంజనీర్లు ఉద్యోగులు అండగా నిలిచారు. ఆదివారం గ్రామంలోని 300 కుటుంబాలకు ప్రతి ఇంటికి 2 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వస్తువులు కాకుండా ఆర్థిక సాయం



అందజేయడం వల్ల వారికి కొంత ఉపయోగం ఉంటుందనే ఉద్దేశ్యం తో ఉద్యోగులు ఇంజనీర్లు ఈ నిర్ణయం తీసుకొని ప్రతి ఇంటికి తిరిగి రూపాయలు 2 వేలను అందజేశారు. బాధిత కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఉద్యోగులు ఇంజనీర్లు తెలిపారు. తమకు ఆర్థిక సాయం అందజేసిన కేటీపి పి ఉద్యోగులకు, ఇంజనీర్లకు మొరంచపల్లి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.



గృహలక్ష్మీ దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటి స్థలం ఉండి, ఇంటి నిర్మాణం చేపట్టాలనుకునే నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.3లక్షలు అందించడానికి ఈ నెల 10వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం విధితమే. దరఖాస్తుల విచారణ, పరిశీలించదానికి కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఏఈఓ లు, ఐకేపీ సిబ్బందితో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా లబ్ధిదారుల దరఖాస్తుల విచారణ చేపట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని టీంలను తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత, కార్యదర్శులు, రెవెన్యూ, ఐకేపీ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బాలలకు వాహనాలు ఇస్తే చర్యలు

చిట్యాల సీఐ వేణుచందర్

నవతెలంగాణ-చిట్యాల

బాలలకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని చిట్యాల సీఐ వేణు చందర్ హెచ్చరించారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో బాలుడు పట్టుబడగా బాలుడి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి బాలలకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహన దారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దని అన్నారు. ప్రతి వాహన దారుడు విధిగా సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

చర్యలు తప్పవు : సీఐ, ఎస్సై

నవతెలంగాణ-గణపురం

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని చిట్యాల సిఐ వేణు చందర్ ఎస్సై మచ్చ సాంబమూర్తి హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మైనర్ బాలుడు పట్టుబడగా, బాలుడి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామ పరిధి టస్సార్ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాడిగా విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించి రూ.3000 వేలు ఆర్థిక సాయంతో పాటు రైస్ బ్యాగ్ అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మస్కా శేంకర్, తాడిశెట్టి సాయి, చింతకింది రాజు, ఊదరి హరీష్, దడిగేలా మణికంఠ, కొత్తపెల్లి రవీందర్, గోస్కుల బన్నీ, తది ఇతర సభ్యులు పాల్గొన్నారు



కోట గుళ్ళు గోశాలకు దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అమరిశెట్టి శ్రావణ్ మనస్విని దంపతుల కుమారుడు కుశల్ జన్మదినం సందర్భంగా ఆదివారం దానా బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన శ్రావణ్ మనస్విని దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

గోదావరిలో ఇద్దరు గల్లంతు

నవతెలంగాణ- మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి గోదావరి వద్ద ఆదివారం ఇద్దరు మహారాష్ట్ర యువకులు గల్లంతయ్యారు. సదరు ఇద్దరు యువకులు స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు గల్లంతైనట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇకం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజా గొంతుక, ప్రజా యుద్ధనౌక గద్దర్

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజా గొంతుగా ప్రజా యుద్ధనౌక గద్దర్ అని, బ్రతికున్నంత కాలం ప్రజా సమస్యలపై ప్రజా వంతుగా పాలకులకు వినిపించాడని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో గద్దర్ సంస్మరణ సభను సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొరిమి రాజ్‌కుమార్, రమేష్ హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తన తన పాటలతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాడని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమని, సాధించుకున్న తెలంగాణ దొరల పాలైందని అన్నారు. భౌగోళిక తెలంగాణ ప్రజలు ఆశించిన తెలంగాణ రాలేదని ఆయన ఆవేదన చెందాడని గుర్తు చేశారు. ప్రయివేటీకరణ పెట్టుబడిదారీ విధానాన్ని



ఆయన ఎంతగానో వ్యతిరేకించేవాడని, కార్మిక ప్రజా సమస్యలపై తన గళం వినిపించి శ్వాస ఉన్నంతవరకు ప్రజల్లోనే బతికాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోట పలుకుల రమేష్,సోతుకు.ప్రవీణ్ కుమార్, కొరిమి సుగుణ,నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, రాసపల్లి భద్రయ్య,పీక రవి,సాబీర్, యాకూబ్, గోలి లావణ్య, సుమలత, నాగచందన తదితరులు పాల్గొన్నారు.

అందరినీ రెగ్యులర్ చేయాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ- ములుగు

శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, పేషంట్ కేర్, విభాగంలో పనిచేస్తున్న అందరిని రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఏరియా వైద్యశాలలో కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జీఓ 21, జీవో 60 ప్రకారంగా వేతనాలు అందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. జీఓ 60 ప్రకారం రూ.16,500 రావాల్సిన వేతనం కేవలం రూ.11000 మాత్రమే ఇస్తూ కాంట్రాక్టర్లు శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. జీఓల ప్రకారం వేతనం అందించాలని, పని భద్రత కల్పించాలని, వారికి నెలకు ఆరు రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం ఉండదని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం, అది ఇంకా పెంచడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. కార్మిక వర్గం మాయ మాటలు చెప్పే సంఘాల వైపు ఆలోచన చేయకుండా, మన కోసం పోరాడుతున్న సంఘాల వెంట వెన్నంటి ఉండాలని కోరారు. త్వరలో చేపట్టబోయే పోరాటాలకు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ములుగు ఏరియా వైద్యశాలలో అనధికారికంగా 150 పడకల నడుస్తున్నప్పటికీ, 75 పడకలకే సానిటేషన్ వింగ్ ఏర్పాటు చేయడంతో కార్మికులు అధిక శ్రమకు గురికావాల్సి వస్తుందని అన్నారు. 150 బెడ్‌లుగా నిర్ణయించి అందుకు అనుగుణంగా సెక్యూరిటీ, పేసెంట్ కేర్,శానిటేషన్ కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఏరియా హాస్పిటల్,ఏఐటీయూసీ అనుబంధ మెడికల్



కాంట్రాక్ట్ అండ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్, నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్షులుగా ఎనగందుల అనిల్, ఉపాధ్యక్షురాలుగా తోట సంధ్య ప్రధాన కార్యదర్శిగా వనపాక సుజాత, కోశాధికారిగా మాలోత్ భాస్కర్, సహాయ కార్యదర్శిగా సాదు కళావతి, చొప్పదంట మహాలక్ష్మితో హాస్పిటల్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో పాటల రచయితగా స్వంతంగా పాటలు పాడి ఆల్బమ్ విడుదల చేశారు. అందుకు గాను అజితను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్ద కాసు వినోద్, జిల్లా ఉపాధ్యక్షురాలు అజిత, రాజయ్య భాస్కర్ నాయక్, సంధ్య ,కళావతి ,సంధ్య, సమ్మక్క, సమ్మక్క, నరేష్, సౌజన్య కొమురమ్మ, గౌతమ్, స్వరూప, మల్లికాంబ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

చంద్రు తండాలో ఘనంగా బోనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చంద్రు తండా గ్రామంలో ఆదివారం మహిళలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో నృత్యాలు చేస్తూ నైవేద్యం సమర్పించారు. ప్రజలు, పశుపక్షాదులు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో ప్రతి రైతు విరాజిల్లాలని మొక్కులు చెల్లించారు. తెలంగాణ ప్రత్యేక పండుగ అయిన బోనాల పండుగను ఆనందోత్సాహాల నడుమ నిరవహించారు.



ఖాళీ స్థలాలు... దోమలకు నిలయాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల, పెద్దతూండ్ల, రుద్రారం తదితర గ్రామాల్లో రోడ్ల పక్కన, కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలాలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో నిరుపయోగంగా స్థలాలు, రోడ్లపై ఉన్న గుంతల్లో,డ్రైనేజీలో మురుగునీరు చేరడంతో దుర్వాసన వేదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు ఖాళీ స్థలాల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పాలకులు స్పందించి పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మొక్కలు నాటిన బీట్ ఆఫీసర్, పాస్టర్లు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధి రాపల్లికోట గ్రామం లోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం ఆవరణలో ఆదివారం పాస్టర్లు జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో గ్రామ బీట్ ఆఫీసర్ నాగలక్ష్మి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ క్షేమం, స్వతంత్ర సమరయోధుల కుటుంబాల కోసం, ప్రజలందరూ శాంతియుతంగా మెలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, చర్చి ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులకు

నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు నిస్సహాయులైన లవ్వాల, కొండపర్తి గ్రామాల వరద బాధిత కుటుంబాలకు ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో లవ్వాల గ్రామంలో 40 కుటుంబాల, కొండపర్తి గ్రామంలో 60 వరద బాధిత కుటుంబాలకు, 100 కుటుంబాలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. రోజులకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు, 2 గంజులు, 2 గ్లాసులు, 2 గంటెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారంగా వరద బాధితులకు అందించామని తెలిపారు. ఇంకా అర్ధ బాధితులకు సాయం చేసేవారు, సహాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆరెం లచ్చు పటేల్ వరద బాధితులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వి కోవర్ట్ రాజకీయాలు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహాదేవపూర్



కోవర్టు రాజకీయాలు చేసేది బీఆర్ఎస్ నాయకులేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నాపు రెడ్డి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తాను అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకుంటానని, కానీ, నీచపు రాజకీయాల జోలికి పోనని అన్నారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ నాయకులకు పతనం ఖాయమని, అందుకే తాను బీఆరఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకర్ రైతుద్రోహి అని, ఏటా పంట పొలాలు మునుగుతున్నా పట్టించుకోవట్లే దని ఆరోపించారు. ఇప్పటి వరకు నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారం అందలేదని అన్నారు. రెండు నెలల కిందట బీఆరఎస్ నేతలు తనను సస్పెండ్ చేస్తే దానికి సంబంధించిన పేపర్ వార్తలు ఉంటాయని దమ్ము ఉంటే వాటిని చూపాలని కోరారు. పార్టీ నుండి సస్పెండ్ చేస్తే నియోజక వర్గ నాయకులు తనకు ఎందుకు ఫోన్లు చేశారని అన్నారు. సంబంధిత ఆధారాలతో అన్నారం అంబేద్కర్ విగ్రహం వద్దకి వస్తానని, బీఆర్ఎస్ నాయకులు కూడా ఆధారాలతో రావాలని కోరారు. వచ్చేది సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఆకాంక్షించారు.



21న రథయాత్ర కార్యక్రమం

నవతెలంగాణ- కాటారం

ఈనెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం రథయాత్ర ప్రారంభం కానుందని, విజయవంతం చేయాలని కాటారం హనుమాన్ భక్తులు కోరారు. ఆదివారం కాటారం ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి గ్రామానికి మహా యజ్ఞం రథ యాత్ర రానుందని ప్రజలు దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, దారం రమణయ్య, జంగ సమ్మయ్య, మోతుక్కూరి రవి, కుంభం బాపురెడ్డి, సిరిపురం సుధాకర్, దారం రాజబాబు, నామని లక్ష్మీరాజాం, పంతకాని లక్ష్మయ్య, ఎడ్ల నారాయణ, నూకల భూచయ్య, ఎడ్ల చిన్న నారాయణ,నరమళ్ళ రాజయ్య, పెండ్యాల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ వైస్ చైర్మెన్ హరిబాబు పరామర్శ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కాసింపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మోకిడి చిన్న అయిలయ్య కుటుంబాన్ని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్న ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, బీఆర్ఎస్ ఎస్సి సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడి అశోక్, బీఆర్ఎస్ పార్టీ 13వ వార్డు అధ్యక్షులు గండి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బేతు రమేష్, తూటి దేవేందర్, గండి చిరంజీవి, పూసల యుగేంద్ర చారి, జోరు రాజ్ కుమార్, మోకిడి తిరుపతి, సురేష్, అశోక్, సంపత్, రమేష్, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర మంత్రి ధర్మారావుబాబా ఆత్రంను కలిసిన తుడుందెబ్బ జిల్లా నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

గడ్చిరోలి జిల్లా అహెరిలో మహారాష్ట్ర మంత్రి ధర్మారావుబాబా ఆత్రంను ఆదివారం తుడుందెబ్బ జయశంకర్ జిల్లా అధ్యక్షులు కుమార్, ఆదివాసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మడే సత్యనారాయణ రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

రాపల్లి కోటలో చిన్నపిల్లలకు టీకాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం ఆరోగ్య ఉప కేంద్రంలోని రాపల్లి కోట గ్రామంలో ఇమ్యూనైజేషన్‌లో భాగంగా చిన్నపిల్లలకు టీకాలు వేశారు. సీజనల్ వ్యాధులు, తదితర బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో ఇంటి పరసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఏవేని అనారోగ్య సమస్యలు సంభవిస్తే ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించి వారి సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎండీ మసూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ కె సత్యనారాయణ, ఏఎన్ఎం జి కనక దుర్గ, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గణపురం మండల అధ్యక్షుడిగా నియామకమైన అరుముల్ల ఎల్లస్వామికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన్ సుందర్, పట్టణ అధ్యక్షులు జీవన్ ఉపాధ్యక్షులు రాజేందర్, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ నియామక పత్రాలు అందజేశారు.

జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పుప్పిరెడ్డి రాజక్క కుటుంబాన్ని ఆదివారం స్థానిక జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సింగిరెడ్డి రమేష్‌రెడ్డి, వార్డ్ మెంబర్ పుప్పిరెడ్డి పద్మ, పుప్పిరెడ్డి దేవేందర్ రెడ్డి, మహదేవపూర్ మండల ఎన్‌యుసిఐ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

నవతెలంగాణ - ములుగు

మండలంలో రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన అనిశెట్టి రజినీకాంత్ (26) అనే యువకుడు ఈనెల 4 న తనకు తాను పడి తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తిప్పాని వెంకటేశ్వర్ తెలిపారు. రజినీ కాంత్ పనిమీద కరివేన గోవర్ధన్ రెడ్డి వద్దకు ములుగుకు వచ్చి పని ముగించుకొని బైక్‌పై వెళ్తూ ములుగు పెట్రోల్ పంపు వద్ద అదుపు తప్పి కిందపడ్డారు. తలకు, చాతికి తీవ్ర గాయాలు కాగా హనుమకొండ అమృత హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి శెట్టి రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడు మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రానికి చెందిన యువకుడు బొమ్మ శివాజీ (24) ఆదివారం వ్యవసాయ బావిలో దూకి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివాజీ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాకపోవడంతో కొంతకాలంగా ఓసిడి అనే మానసిక వ్యాధితో బాధపడుతుండేవాడు. ఆదివారం మృతుడి కుంటుంబానికి చెందిన వ్యవసాయ బావిలో దూకి మృతి చెందాడు. మృతుడి తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
సోమవారం 14 ఆగస్టు 2023 3

యుద్ధభేరి సభకు తరలిన పద్మశాలీలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు ఆదివారం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పద్మశాలీలు భారీగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు పద్మశాలీల జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్త ఆంజనేయులు, రామ రమేష్, వెల్దండి లక్ష్మణ్, వేముల నాగరాజు, వెలిశాల బాబు, రామ యాదగిరి, కుసుమ సారంగపాణి, మాటేటి అశోక్, సురేష్, సాంబయ్య, రంజిత్, నగేష్, మల్లేశం, చంద్ర శేఖర్, ఉపేందర్, కనకరాజు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

మండల రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సంగెం

నూతన మండల రజక సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మునుకుంట్ల మోహన్, అధ్యక్షుడిగా బొడ్డుపెల్లి వెంకట్రాజ్యం, ప్రధాన కార్యదర్శిగా బర్ల యువరాజు, ఉపాధ్యక్షులుగా అలుగునూరి రమేష్, కొండ్రాతి పాణి, సంయుక్త కార్యదర్శిగా చాపర్తి రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా దురిశెట్టి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా చాపర్తి శ్రీనివాస్, నంగునూరి శంకర్, గట్టికొప్పుల ఎల్లయ్య, నల్లతీగల అశోక్, ముఖ్య సలహాదారులుగా నల్లతీగల ప్రభాకర్, బొడ్డుపెల్లి రాములును ఎన్నుకున్నారు.

గౌడ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని గౌడ కులస్తులు ఐక్యంగా పోరాటాలు చేసి గౌడ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా పూర్తి కమిటీని జిల్లా అధ్యక్షుడు శ్రీపతిగోపిగౌడ్ ఆధ్వర్యంలో ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జనగం వెంకటేశ్వర్లుగౌడ్‌ల సమక్షంలో హనుమకొండ కమిటీని వేయడం జరిగింది. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి వెంకటనారాయణగౌడ్, గుల్లపల్లి రవీందర్‌గౌడ్, దొనికల నవీన్‌గౌడ్, గన్నెబోయిన శరబంధంగౌడ్, పంజాల మధుగౌడ్, కార్యదర్శులుగా తాళ్లపల్లి రమేష్‌గౌడ్, కట్కూరి నాగరాజుగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బోల్లపల్లి మహేష్‌గౌడ్, నాగపురి రాజయ్యగౌడ్, కార్యవర్గ సహాయక కార్యదర్శిలుగా తాళ్లపల్లి రమేష్‌గౌడ్, చిర్ర వెంకటస్వామిగౌడ్, కుమారస్వామిగౌడ్, మాచర్ల సాంబయ్యగౌడ్, నాగపురి జగన్‌గౌడ్, చిర్ర వెంకటస్వామిగౌడ్. ఐనవోలు మండల అధ్యక్షునిగా గడ్డం శ్రీనివాస్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు: ఎంపీపీ తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్య నాయక్ తండ గ్రామాలలో ఆదివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి నినాదాలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలు ప్రత్యేక కృషితో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందంజలో ఉంచారన్నారు. హనుమకొండ జిల్లాలో శాయంపేట మండలంలోని కాట్రపల్లి, గంగిరేణిగూడెం గ్రామాలలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత గండ్ర దంపతులకు దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి బ్రహ్మరథం పట్టి గండ్ర దంపతులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, సర్పంచ్‌లు భూక్య రమేష్, ముక్కెర అనూష, ప్రేమసాగర్, శానం మంజుల పరమేష్, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, నాయకులు రవీందర్, మహేందర్, కుమారస్వామి, రాజయ్య, రవీందర్, గోపాల్, రెడ్డినాయక్, మల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆటల పోటీలలో గెలుపోటములు సహజమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో వరంగల్ డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-7, 11 సంవత్సరాలలోపు బాల బాలికలకు చెస్ ఛాంపియన్‌షిప్- 2023 పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములతో సంబంధం లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. మిగతా ఆటలతో పోలిస్తే చెస్‌కు ప్రత్యేక స్థానం ఉంటుందని, మేధాశక్తికి ఏకగ్రత పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వాహకులకు చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సూదాటి రాజేశ్వర్‌రావు, పూనాటి హరిబాబు, చెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్ ప్రసాద్, కోశాధికారి రవీందర్ వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కన్నా, చీఫ్ అడ్వయిజర్ సంజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలుద్దాం

నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన చీఫ్ విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా/హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 9వ డివిజన్‌లోని కాకతీయకాలనీలో ఆదివారం నిత్యవసర వస్తువులను ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు, హనుమకొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎడా తెరవని వర్షాల కారణంగా ఒక సంవత్సర కాలంలో పడేటువంటి వర్షం ఈచారిత్రాత్మక నగరంలో ఒకరోజులో పడటం కారణంగా పెద్ద ఎత్తున ప్రజలందరికీ ఇబ్బంది కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ అధికారులు, కమిషనర్, రెవిన్యూ, పోలీస్, ఫారెస్ట్ డిపార్టుమెంట్లు, ఇతర సంఘాల అధికారులు అందరూ కూడా మంత్రి కేటీ రామారావు ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షించి ఎన్‌డిఆర్‌ఎఫ్, రెస్క్యూ టీమ్స్ కావలసినటువంటి సామాగ్రిని కూడా అందించడం జరిగిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బీదలందరికి కూడా నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి 600 మందికి అమెజాన్ ఆధ్వర్యంలో బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శౌరిరెడ్డి నాయకత్వంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా సమన్వయం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి వరద బాధితులకు రూ.3,000 విలువ గల దోమతెరలు, ఇంటి పైకప్పుల కోసం టార్పాలిన్ కవరు, బకెట్, బ్రష్‌లు, నిత్యవసర వస్తువులు అందించడం జరిగిందన్నారు. వరదల వల్ల గృహాలు పాడైనట్లయితే గృహలక్ష్మి కింద అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, స్థానిక కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ 9వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ అజిత్‌కుమార్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సమ ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఆరూరి



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని గుంటూరుపల్లి (నర్సింహులగూడెం) రోమన్ క్యాథలిక్ క్రైస్తవుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో 2 సార్లు నన్ను గెలిపించడంలో క్రైస్తవుల పాత్ర ఎంతో ఉందని తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని దేవాలయాలకు, మసీదులకు, చర్చిలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్, రిటైర్డ్ కమాండెంట్ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ జయపాల్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు సమ్మయ్య, సర్పంచ్‌లు సునీత కుమార్, రాజమణి బెన్సన్, కుమారస్వామి, పాక్స్ వైస్ చైర్మన్ బాబు, అధికార ప్రతినిధి మిద్దపాక రవీందర్, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు భూపాల్‌రెడ్డి, షణ్ముఖరెడ్డి, మండల రైతు అధ్యక్షులు రాఘవులు, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సదానందం, మాజి వార్డు సభ్యులు హుస్సేన్, వివిధ గ్రామాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

సన్‌రైస్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సన్‌రైస్ అవుట్‌డోర్ స్టూడియోని ఆదివారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. వరంగల్ ట్రైసిటీకి కూత వేటు దూరంలో ఉన్న దామెరలో 8 ఎకరాల స్థలంలో స్టూడియోని ఏర్పాటు చేసినందుకు యజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వివాహ వేడుకలో భాగంగా నిర్వహించే అవుట్‌డోర్ ఫోటోషట్‌కి అధునాతనంగా ఏర్పాటు చేసిన ఈస్టూడియో ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామాల్లో, పట్టణాల్లో కూడా వివాహ వేడుకలకు టెక్నాలజీని వాడుకొని జీవితకాలం గుర్తుండే విధంగా ఫోటోలు తీసుకొని ఆనందించాలన్నారు. ఈకార్యక్రమంలో స్టూడియో డైరెక్టర్ సంతోష్, ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ట, బుచ్చిరెడ్డి, రఘుపతిరెడ్డి, గరిగే కృష్ణమూర్తి తదితర నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ఫలాలు అందాలంటే కేసీఆరే రావాలి: జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజలకు అభివృద్ధి పలాలు అందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ గెలిస్తేనే సాధ్యమవుతుందని హనుమకొండ జిల్లా జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కోతుల నడుమ, పెంచికలపేట గ్రామాల్లో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత ఏం జరిగిందనేది, ప్రజలు ఒకసారి పునరాలోచించుకోవాలని తెలిపారు. తెలంగాణకు ముందు రోజుకు ఆరు గంటల కరెంటు కూడా సరిగా రాకపోయేదని గుర్తు చేశారు. ఒక్క పంట తీయడానికి మూడుసార్లు కరెంటు మోటార్లు కాలిపోయేవన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల మరమ్మత్తు, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, ఎకరాకు పదివేల రూపాయల రైతుబంధు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే వారం రోజుల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం, రెండు పంటలు పండేందుకు కాళేశ్వరం నీరు, అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు, భారతదేశంలో ఈపథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. ఆసరా పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, సబ్బండ వర్ణాలను ఆదుకున్న ఘనత కేసిఆరేకే చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో కోతులనడుమ సర్పంచ్ భవాని దేవేందర్‌రావు, పెంచికలపేట సర్పంచ్ సామల జమున సురేష్ రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతిరవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్‌ఎస్ నాయకులు ఎల్తూరి స్వామి, వెంకటేష్‌యాదవ్, అల్లకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో కుమ్మరుల స్థానం విడదీయలేనిది: ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

పుట్టిన నుండి చనిపోయే వరకు మనిషి జీవితంలో జరిగే వేడుకలలో కుమ్మరి కులస్తుల పాత్ర విడదీయలేనిదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ ఉర్సు కుమ్మరి(శాలివాహన) సంఘం కుమ్మరి వాడలో జరిగిన 15వ మహాసభ కార్యక్రమానికి హాజరైన ఆయన కుమ్మరి సంఘం నూతన కమ్యూనిటీ హల్‌ను మాజీ ఎంబీసీ చైర్మన్ తాండూరి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు ఆయన కుమ్మరి కులస్తులు కుండలు తయారు చేసే ఇరుసుపై మట్టి కుండను సరదాగా తయారు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కుమ్మరి యువతకు కావాల్సిన తోడ్పాటును అందిస్తామని, కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఏ విధంగా అండగా ఉండాలో ఆలోచన చేసి వారి కుల వృత్తులను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. పుట్టినప్పటి నుండి, చనిపోయే వరకు అన్ని వేడుకలలో కుమ్మరి కుల స్తులు తయారు చేసే మట్టి కుండలతోనే ప్రతి కార్యక్రమాన్ని చేస్తామన్నారు. కుమ్మరి వాడ ప్రధాన జంక్షన్‌లో మొల్ల కవయిత్రి విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు ఎకరం స్థలంలో కుమ్మరి కులస్తులకు ఉపయోగపడే విధంగా రూ.రెండు కోట్ల నిధులతో భవంతిని నిర్మించి ఇస్తామన్నారు. కుమ్మరి కులస్తుల లెక్కలు తీసి ప్రభుత్వ పరంగ సాయం అందే విధంగా సహకరిస్తానని, పెన్షన్లు, అందిస్తామని ఈప్రాంతాన్ని గొప్పగా అభివృద్ధి చేసి చూపెడతానన్నారు. రాష్ట్రంలో ప్రతి కులాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాలను ఆదుకుంటున్నారని రైతుబంధు, రైతు బీమా ద్వారా రైతన్నలకు అండగా ఉండటంతో పాటు కుమ్మరిలకు బిసి లోన్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లో ప్రాధాన్యత కల్పించడంతోపాటు గహలక్ష్మిలను అందిస్తామన్నారు. కుమ్మరుల అండ తనకు ఉంటే ఈప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, పరపతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవునూరి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి ఆనందం, ఆవు నూరి రామన్న, రాష్ట్ర వృత్తి దారుల సంఘం అధ్యక్షులు నేదునూరి రాజేందర్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి, కందికొండ వేణుగోపాల్, జి.కార్తీక్, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నాంపల్లి ప్రభాకర్, డాక్టర్ రాజకుమార్‌లు, కార్యవర్గ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కెయుక్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవి ద్యాలయాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలని ఆదివారం హైదరా బాదులోని ఎంఐఎం పార్టీ ఆఫీసులో ఎంఐఎం పార్టీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీని కలిసి కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. అసెంబ్లీలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ చేయాలని మాట్లాడినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ సీఎంతో మాట్లాడి రెగ్యులరైజేషన్ చేసే విధంగా మీరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఎం. రామేశ్వరరావు, చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, కో- చైర్మన్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్, డాక్టర్ వెంకటేష్, కో- కన్వీనర్ డాక్టర్ నరేందర్‌రెడ్డి, అజయ్, డాక్టర్ అనిల్, ఆర్‌డి ప్రసాద్, చందులాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

పద్మశాలి యుద్ధభేరికి కదలిన పద్మశాలీలు

నవతెలంగాణ-సంగెం

ఛలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు మండల కేంద్రం నుండి కందగట్ల నరహరి ఆధ్వర్యంలో వందమంది బయలుదేరి వెళ్లారు. ఆదివారం కోరుట్లలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి మహాసభకు బస్సుల్లో తరలి వెళ్లారు. మండల పద్మశాలీలు బిట్ల సత్యనారాయణ, ఐపక్రయల విజయ్, మనోహర్, అనుమాండ్ల రమేష్, బాల్య శేఖరయ్య, కుసుమ సాంబమూర్తి, కొంతం వేణు, యాకయ్య, కందగట్ల వెంకటేశ్వర్లు, సంపత్, బిట్ల రామకృష్ణ, బూర ప్రకాష్, సుధాకర్, చిందం వీరస్వామి, పులిపాటి లింగమూర్తి, మధు, సత్యం తదితరులు వెళ్లారు.

గౌడ కులస్తుల గుర్తింపు కోసం సభ్యత్వాల కార్డులు: ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

దశాబ్ది కాలంగా వరంగల్ నగరంలో గౌడ కులస్తుల సభ్యత్వ వ్యవహారం మూలుగుతూనే ఉందని ఎంతోమంది నాయకులు వచ్చి పోయారని నేడు ఆ కల సహకారం జరిగిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేనీ నరేందర్ అన్నారు. వరంగల్ గీత పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ గ్రూప్ -1 ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ఉర్సు, కరిమాబాద్, ఖిలా వరంగల్, రంగశాయిపేట ప్రాంత గౌడ కులస్తులకు సభ్యత్వ కార్డుల జారీ కార్యక్రమాన్ని ఆదివారం కరీమాబాదులోని రేణుక ఎల్లమ్మ నూతన కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు శంభునిపేట ప్రధాన రహదారి వద్ద గౌడ కులస్తులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బయలుదేరి గజమాలతో సత్కరించి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గౌడ కులస్తులకు సభ్యత్వ కార్డులను అందజేశారు. సమావేశంలో గౌడ కులస్తులు రోడ్డు వెడల్పులో ఇల్లులు కోల్పోయిన గౌడ కులస్తులకు రెండు పడకల గదుల నిర్మాణం అందించాలని, వైన్ షాప్ వేలాలలో రిజర్వేషన్లు కేటాయించాలని, బీసీ బంధులో గౌడ కులస్తులు లేనందున ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, ఉర్సు, రంగశాయిపేట, దేశాయిపేట గౌడన్నలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు రేణుక ఎల్లమ్మ దేవాలయాలు కట్టిస్తున్నామని తాను మేయర్ గా ఉన్నప్పుడు కమ్యూనిటీ హాల్ కట్టించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రంగసాయిపేట కమ్యూనిటీ హాల్‌కు 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అతి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కరీమాబాదులోని భవనానికి 60 లక్షల రూపాయలు కేటాయించి నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టామని ఉర్సు బండ్‌కు రూ.15 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామని రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేసి చూపెట్టామని దీంతో గతంలో కరీమాబాద్ ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో మీ కళ్ళముందే కనిపిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండ వెంకన్న గౌడ్, కల్పన సంజయ్ బాబు మార్పుల రవి, బత్తిని వసుంధర నాగపురి వెంకటేశ్వర్లు, భోగి సువర్ణ సురేష్, గోశాల పద్మ స్వామి గౌడ్ బైరబోయిన ఉమా దామోదర్‌యాదవ్, గడ్డం యుగంధర్, కేరళ, పద్మ, జనార్ధన్, డైరెక్టర్లు నాగపురి సంజయ్ గౌడ్, బత్తిని సుదర్శన్, మోడల్ ప్రవీణ్, పొగాకు సందీప్ గోశాల శ్రీనివాస్, పాలకుర్తి చిన్న, మాజీ కార్పొరేటర్లు, గౌడ కులస్తుల నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి.బి కమలాసన్‌రెడ్డిని ఇండియన్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ చైర్మన్ జె.రాజమౌళి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హయత్ ప్యాలెస్ హోటల్‌లో ఘనంగా సన్మానించారు. ఇందులో ఫార్మా ఇండస్ట్రీస్ స్టేట్, కేంద్ర డ్రగ్ అథారిటిస్ పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా జె.రాజమౌళి ఫార్మసీ పరిశ్రమ యొక్క సమస్యలను రెగ్యులేటరీ అధికారులకు, డ్రగ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌కు, డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డా.రాంకిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మందుల యొక్క నాణ్యతకు భంగం కలగకుండా అన్ని విధాల ఇండస్ట్రీస్‌ల యెక్క సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఐడీఎంఏ ఆధ్వర్యంలో స్టేట్ లైసెన్సీ అథారిటీస్ అధికారులు అయినటువంటి డ్రగ్ కంట్రోలర్ ఇన్‌చార్జ జాయింట్ డైరెక్టర్ రామ్‌ధన్, డిప్యూటీ డైరెక్టర్‌లు అయిన సౌభాగ్య లక్ష్మి, సరళారెడ్డి, రాజవర్ధనచారి లను సన్మానించడం జరిగింది. ఈఉన్నత స్థానాలను అలంకరించిన రాజమౌళి, రామ్‌కిషన్, రామ్ దాస్ సౌభాగ్య లక్ష్మి, రాజవర్ధనచారి, సరళలు వీరు కాకతీయ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులని వీరు కెయూ పూర్వ విద్యార్థులు కావడం మాకు ఎంతో గర్వకారణమని ప్రొఫెసర్ గాదె సమ్మయ్య తెలిపారు. ఈపూర్వ విద్యార్థులను ప్రస్తుత విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలని యూనివర్సిటీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య తెలిపారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

అంగన్‌వాడీ ప్రాంగణంలో మొరం పోసిన అధికారులు



నవతెలంగాణ-ఆత్మకూర్

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచనలతో అగ్రంపహాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి అంగన్‌వాడీ ప్రాంగణంలో దగ్గరుండి మొరం పోయించారు. 'చెట్ల కిందనే అంగన్‌వాడీ పాఠాలు' అవస్థలు పడుతున్న విద్యార్థులు అనే కథనం నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. దీంతో నవ తెలంగాణ పత్రికకు అంగన్ వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు చెట్ల కిందనే అంగన్‌వాడీ పాఠాలు నిర్వహించడం వలన తీవ్రమైన ఇబ్బంది ఎదురవుతుందని వెంటనే జిల్లా అధికారులు, ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపి పక్కా భవనాన్ని మంజూరు చేసి, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

బ్రిడ్జి నిర్మాణ సర్వేలు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట మండల శివారులో ప్రవహిస్తున్న మున్నేరు వాగు పై చెక్ డ్యామ్ బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం అధికారులు ఏఈ సురేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజులు ఆదివారం సర్వే చేపట్టారు. ఈ సర్వే పనులను స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పర్యవేక్షించారు, ఈసందర్భంగా సర్పంచ్ కుండే మల్లయ్య మాట్లాడుతూ, మండల శివారులో ప్రవహిస్తున్న మున్నేరు వాగు చెక్ డాం, బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం రూ 18.78 కోట్ల నిధులు మంజూరు అయిందన్నారు. గత 30 సంవత్సరాలుగా మున్నేరు వాగు బ్రిడ్జి లేక ఎంతో మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ రైతుల తమ ప్రాణాలు ప్రాణంగా పెట్టి వాగు దాటి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తున్నారన్నారు. ఈబ్రిడ్జి నిర్మాణంతో రైతుల కష్టాలు తీరుతాయని, వాగు దాటి వ్యవసాయ పనులు చేయాలంటే ఎంతో భయపడుతున్నారన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో వారితో మాజీ జెడ్పీటీసీ జున్నుతుల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్, రైతులు జున్న తుల మహేందర్ రెడ్డి, గట్టు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రవీందర్ రావు పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రానికి చెందిన దేశ గాని వెంకటయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ఓదార్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని గ్రామ అభివృద్ధిలో పాల్గొన్న వ్యక్తి ఇటీవల మరణించడం ఎంతో బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, మునిగల వీడు సర్పంచ్ నల్లని నవీన్ రావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మంగళపల్లి కన్నా, దాసరి ప్రకాష్, కందుకూరి వెంకటాద్రి, మడత వెంకన్న, తొర్రూరు ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, కొప్పు శ్రీనివాస్, గోపగాని యాకన్న, వెన్నం క్రాంతి, కుటుంబ సభ్యులు దేశగాని అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్వింటా బియ్యం అందజేత



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కనుకుల లెనిన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోల్లికొండ మధు పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ లెనిన్ మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, అహర్నిశలు పార్టీ బలోపేతానికి కృషి చేసే వారని, కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అన్ని వేళలా అండగా ఉంటుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు కర్రె యాకయ్య, మొల్కపురి చిరంజీవి, కోరే కుమారస్వామి, కాలే శ్రీశైలం, పోతరాజు బాలకట్టయ్య, కట్టయ్య, శ్రీరాముల రాములు, కుండే మల్లయ్య, కనుకుల కొమురయ్య, కనుకుల రాములు, ముత్యం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన పద్మశాలీలు

నవతెలంగాణ-పాలకుర్తి

రాజ్యాధికార సాధన కోసం, పద్మశాలి కులస్థుల హక్కుల సాధన కోసం జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆదివారం నిర్వహించిన పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు జనగామ జిల్లా పాలకుర్తి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు మాచర్లసారయ్య మాట్లాడుతూ పద్మశాలీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం కోరుట్లలో నిర్వహించిన పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి సభ ద్వారా తమ వాణి వినిపించనున్నామని, చేనేత గళం వినిపించాలంటే చట్టసభలలో అన్ని రాజకీయ పార్టీలు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పద్మశాలీలకు జనాభా దామాషా ప్రకారం దక్కాల్సిన న్యాయమైన రాజకీయ ప్రాధాన్యం దక్కడం లేదని, ఆ దిశగా అడుగులు పడడం లేదని, దీంతో అన్ని రాజకీయ పార్టీల తీరును ఎండగట్టేందుకు ఈ సభ ద్వారా అల్టిమేటం ఇవ్వనున్నామని తెలిపారు. ఈ సభకు తరలి వెళ్లిన మండల పద్మశాలి సంఘం నాయకులు కూరపాటి సుదర్శన్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, మడత శ్రీనివాస్, కనుకుంట్ల కన్నయ్య, మార్గం లక్ష్మీనారాయణ, దేవసాని కపాకర్, బిర్రు సోమన్న, రాపోలు సోమేశ్వర్, శ్రీరామ్ సుధాకర్, చిలకమారి సమ్మయ్య, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, పోగు చిరంజీవి, పోగు వాసుదేవ్, దేవసాని నరేష్, రమేష్, ఐరోండ్ల మార్కండేయ, అనిల్ తదితరులు వెళ్లారు.

17న కొమ్మూరికి ఘన స్వాగతం పలుకుదాం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమింపబడిన మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈనెల 17న జనగామకు వస్తున్నందున ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కార్యకర్తల, ముఖ్య నాయకుల సమావేశంలో తీర్మానించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకులు జిల్లెలా సిద్ధారెడ్డి, నాయకులు ఉడత రవి యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ నెల 17న డీసీసీ అధ్యక్షులుగా నియమింపబడిన తరువాత మొట్టమొదటిసారిగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ పట్టణానికి వస్తున్నారని, ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని కోరారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ గెలుపుకోసం డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీటకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల (బోరింగ్) మల్లారెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, 1,4,9 వార్డుల కౌన్సిలర్లు రామగల్ల విజయ్ కుమార్, మంత్రి శ్రీశైలం, ముస్తాల చందర్, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, పట్టూరి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, స్వరూప, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా, మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎంగాలి సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులుగా కొత్త అంజయ్య, గ్రామఉపాధ్యక్షులుగా భూషిగంపల సమ్మయ్య, కల్లే మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎంగాలి సతీష్, కార్యదర్శిగా చిటకోరు సుభాష్, బండ అంజయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, లింగాలగణపురం మండలయూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బస్వగాని నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బస్వగాని ఉపేందర్, సీనియర్ నాయకులు బండ స్వామి, బర్ల అంజయ్య, దయ బీరయ్య, బర్ల పెద్దొళ్ళయాదగిరి, బంద్రు జెన్నయ్య, బొమ్మెళ్ల యాదగిరి, బస్వగాని ఆంజనేయులు, బండ అంజయ్య, సందేనా పోషయ్య, బంద్రు సిద్దులు, బస్వగాని రాములు, పాటి అయోధ్య చిరంజీవి, ఎలాశ్రీను, యూత్ నాయకులు దయ సాయి, దయ ఉదయ్, బర్ల సంపత్, సందేనా చింటూ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జయంతి ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను తెలంగాణ బహుజనులందరూ ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ)రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య గౌడ్ కోరారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని వేడుకల హాలులో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా(మోకుదెబ్బ)రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య గౌడ్, జనగామ యాదాద్రి సూర్యాపేట నల్లగొండ వరంగల్ కోఆర్డినేటర్ గుండ్లపల్లి వెంకన్న గౌడ్ హాజరై మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉంటూ మన హక్కుల కోసం మనం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో పాపన్న జయంతి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలకు ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. స్థానిక ధర్మకంచ ప్రాంతానికి చెందిన నిరుపేద ఇరుగు కార్తీక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అదే ప్రాంతానికి చెందిన సానబోయిన రాజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. స్థానిక నేతల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కిరణ్ కుమార్ గౌడ్ మృతుల కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకొని, ఇరుగు కార్తీక్ కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం, సానబోయిన రాజు కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు ఏలాంటి అవసరమైన తనను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, ఎంపీటీసీ తీగల సిద్ధూ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గంధమల్ల మల్లేశు,మురళీకృష్ణ, కౌశిక్, నాగపురి రవి, ఉదయ్ కుమార్, అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



మార్క్సిజమే మానవాళికి సరైన మార్గం

సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

దేశంలో మార్క్సిజమే మానవాళికి సరైన మార్గం అని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని గాయత్రి గార్డెన్లో సీపీఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు మూడో రోజుకు చేరుకున్నాయి. పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల పని అనే అంశంపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు క్లాస్ బోధించగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి ప్రిన్సిపాల్ వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ నిర్మాణం-కర్తవ్యాలు అనే అంశంపై క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ దోపిడి రహిత సమాజం కోసం నిరంతరం పోరాడుతుంది సీపీఎం పార్టీ అన్నారు. వర్గ పోరాట ద్వారా సమాజ మార్పుకు నాంది పలుకుతుందని దేశంలో వర్గ పోరాటాలు ఉధృతం చేయాలని ఆయనపిలుపు నిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి జన్ దన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామని మోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఆయన ప్రశ్నించారు. నల్లధనం వెలికి తీయకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశము నుండి అనేకమంది పెద్దలు పారిపోయారన్నారు. కరోనా కాలంలో పేదల ఆర్థిక పరిస్థితులు ఘోరంగా దెబ్బతింటే ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ పెద్దల ఆస్తులు ఎలా పెరగాయని వారు ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకులకు చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండడానికి ఇల్లు లేక చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్లలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాల వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, భూక్యా చందు నాయక్, పోదల నాగరాజు, మండల కార్యదర్శి గంగపురం మహేందర్, నాయకులు తుటీ దేవదానం, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, రామావత్ మీట్యా నాయక్, చీర రజిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధర్మానాయక్, దడిగే సందీప్, వెంకటేష్, శ్రీకాంత్, చందు, శంకరయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్ర ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ వెంకటేశం



నవతెలంగాణ-పాలకుర్తి

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈనెల 14 నుండి 24 వరకు ఉచితంగా సినిమా థియేటర్లలో ప్రదర్శించే గాంధీ చిత్ర ప్రదర్శనను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తీరందాస్ వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ప్రారంభం సందర్భంగా 2022లో గాంధీ చిత్ర ప్రదర్శనను ఉచితంగా నిర్వహించారని, విద్యార్థులు వేలాదిగా తరలి వచ్చారని తెలిపారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉచిత చిత్ర ప్రదర్శన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో చిత్ర ఉచిత ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 14 నుండి ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు, 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే, 20 వ తేదీన ఆదివారం చిత్ర ప్రదర్శన ఉండదని అన్నారు. 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోదియేటర్‌ల నిర్వాహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ, సమాచార పౌర సంబంధాలశాఖ అధికారులు గాంధీ చలన చిత్ర ప్రదర్శన ఎలాంటి ఆటంకాలు లేకుండా చేడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ లక్ష్మీ థియేటర్‌లో...

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ థియేటర్లో ఈ నెల 14 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నందున విద్యార్థులు తప్పనిసరిగా తిలకించాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా సినిమా థియేటర్‌లో ప్రదర్శిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెల 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు.

యుద్ధభేరికి పద్మశాలీ కులస్తులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



నూతనంగా ఏర్పడ్డ తెలంగాణలో పద్మశాలీల యొక్క రాజకీయ దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన మన వాటా సాధించుటకై మన హక్కులను అలాగే మన అస్తిత్వంతో ఆత్మగౌరవం చాటుకొనుటకు మన పద్మశాలీల యొక్క రాజకీయ చైతన్యాన్ని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించుటకు ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ముందు మన తెలంగాణలో పద్మశాలీల యొక్క అస్తిత్వాన్ని కాపాడుకునే దిశగా ఆయా గ్రామాలలో పద్మశాలీ కులముల నుండి నాయకులను తయారు చేసి గ్రామీణ స్థాయి నుంచి సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ స్థాయిల వరకు మా అస్తిత్వం కొరకు మా యొక్క జీవన భృతిని మెరుగుపరుచుకునే దిశగా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను సాధించుట దిశలో ఈ నాయకత్వం అవసరమని ఈసభ యొక్క తీర్మానం చేయడం జరిగింది. అలాగే తెలంగాణలో ఉన్నటువంటి పద్మశాలి కులస్తులందరూ మన నాయకులను కాపాడుకునే దిశగా గెలిపించే బాధ్యత కూడా మన అందరి పైన ఉన్నదని అలాగే మన కులంతో కలిసివచ్చే కులాలందరినీ సహకరించే మనతోపాటు మన పనిలో సహకారం ఉన్నటువంటి మిగతాకులాల అందర్నీ కలుపుకొని రాజకీయంగా ఎదుగడం కొరకు చేతివృత్తులపై పైన ఆధారపడినటువంటి కులాలన్నిటిని ఐక్యపరుస్తూ పద్మశాలీలందరూ రాజకీయ ఎదిగి ప్రభుత్వంలో అన్నిటిని సాధించుకునే దిశగా కృషికి ఈ యొక్క కోరుట్ల సభ మొదటగా ఉపయోగపడుతుందని భావించడం జరిగింది. ఈ సమావేశంలో బచ్చన్నపేట మండలం నుండి పద్మశాలి నాయకులు గుర్రపు బాలరాజు, మంగళపల్లి కృష్ణమూర్తి, బచ్చన్నపేట గ్రామ ఉప సర్పంచ్కొండ హరికృష్ణ, చక్రాల రాజశేఖర్, రాపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాల పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణానికి చెందిన వివిధ కారణాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు అందుకో లేకపోయిన కొంతమంది లబ్ధిదారులకు ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను మహబూబాబాద్ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం.డి.ఫరీద్, గోగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం తీగలవేణి గ్రామానికి చెందిన ధారవత్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో పాడే మోశారు. అనంతరం సీతనాగారం, కొమ్ముల వంచ గ్రామలలో అనారోగ్యంతో చెన్న వెంకటలక్ష్మీ, బాకీ గోవర్ధన్, నెల్లూరు ముత్తమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ కృష్ణారెడ్డి, నర్సింహ నాయక్, మన్మోహన్ రెడ్డి, శోభన్ రెడ్డి, మోహన్ రెడ్డి, యశ్పాల్ రెడ్డి రమేష్, రవి, మంగిలాల్ పాల్గొన్నారు.





హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి...

నిధులు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాం పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేయడం హర్షనియం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ లు అన్నారు.స్థానిక పాకాల చెక్ డ్యాం పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్లో బిఆర్ఎస్ శ్రేణులు సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాల చిత్రపటాలకు క్షీరాభిషేకంచేసి, టపాసులు కాల్చుతూ స్వీట్లు పంచుకుని ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత వాసులకు ప్రధాన సమస్యగా ఉన్న పాకాల చెక్ డ్యాం పై హై లెవెల్ బ్రిడ్జి లేకపోవడం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఎమ్మెల్యే హరిప్రియా అనేక సార్లు ప్రాంత వాసుల రహదారి కష్టాలను చూసి సీఎం కేసీఆర్, మంత్రి వర్గం దృష్టికి తీసుకవెళ్లారని చెప్పారు. పట్టువదలని విక్రమార్కుడిలా ఈ ప్రాంత వాసుల రహదారి కష్టాలను తీర్చడానికి కృషి చేసిన ఎమ్మెల్యే హరిప్రియాకు, నిధులు మంజూరు చేసిన సిఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, జి.తారాబాయి, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, బిఆర్ ఎస్ నాయకులు పి.రాధాకృష్ణ,యం.శ్రీనివాస్, ఎల్.ఉమేష్ పాల్గొన్నారు.

వర్షాలకు ఇండ్లు కూలీన బాధితులకు బియ్యం వితరణ

నవతెలంగాణ-గార్ల



ఇటివల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో ఇండ్లు కూలీన బాధితులు పుట్టకోటకు చెందిన మైసా ప్రసాద్, కంద్రాతి అన్నపూర్ణలకు గార్లకు చెందిన గణేష్ యువసేన ఆధ్వర్యంలో బియ్యం, దుస్తులు, కూరగాయలు ఆదివారం వితరణగా అందించారు.వర్షాలకు ఇండ్లు దెబ్బతిన్న బాధితులకు యువత అండగా ఉండటం అభినందనీయం అని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాల్, రమేష్, సుందర్, శ్రీకాంత్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు



ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు కంకటి శ్రీధర్, ప్రభాకర్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు



సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక జెడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తొర్రూర్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంగళపల్లి శ్రీనివాస్ స్థానిక సీఐ సత్యనారాయణతో కలిసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్లో చదువుకుంటున్న పిల్లలు పేదరికంలో ఉండి చదువుకు ఎక్కడ అవకాశం లేక తొర్రూరులో ప్రభుత్వ పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ చదువుకుంటున్నారని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక అం శాలు, భద్రత పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్వాహకులతో మాట్లాడి తగిన సూచనలు చేశారు.పిల్లలు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో గొప్ప స్థాయిలో స్థిరపడాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రభులుతున్నాయని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిత దేవి, హాస్టల్ కేర్ టేకర్ రమేష్, హైస్కూల్ పీడీ ఐలయ్య, వైద్య సిబ్బంది రాజ్ కుమార్, రేణుక, సునితట్, అరుణ, బీఆర్ఎస్ నాయకులు రాయిశెట్టి వెంకన్న, బొలగని వెంకన్న, మధు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని పరామర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



అనారోగ్యంతో బాధపడుతున్న మండల వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పనను ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఆదివారం పరామర్శించారు.తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను ఎంపీపీ కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

గాంధీ చలన చిత్ర ఉచిత ప్రదర్శనకు ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపులో భాగంగా ఈనెల 14 నుండి 24 వరకు రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లలో భాగంగా జిల్లాలో కూడా ఆ చిత్ర ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చిత్ర పదర్శన వీక్షించడానికి విద్యార్థులను థియేటర్ల వద్దకు ఉచితంగా తీసుకెళ్లి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా జనగామ పట్టణములో దేవి, కృష్ణ కళామందిర్, స్వర్ణకళా మందిర్, స్టేషన్ ఘన్పూర్‌లో మహాలక్ష్మి, పాలకుర్తిలో తిరుమల థియేటర్లలో ఈనెల 14 నుండి 24వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15న ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని, 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం 11:30 వరకు చిత్ర ప్రదర్శన కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ చెప్పారు. థియేటర్ల నిర్వహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీస్ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు గాంధీ చలన చిత్ర ప్రదర్శనకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమన్వయం చేయాలన్నారు. అనంతరం భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినందున క్షేత్రస్థాయిలో పనుల పురోగతి తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషనఘన్పూర్, జనగామ ఆర్డీవోలు రామ్మూర్తి, మురళీకృష్ణ, డిఆర్‌డిఏ పీడీ రాం రెడ్డి, డీఈఓ రాము, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు, సిపిఓ ఇస్మాయిల్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఫైర్ ఆఫీసర్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే సిద్ధించిన స్వాతంత్రం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు



ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం తొర్రూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాలకేంద్రం నుండి దుబ్బతండా, అన్నారం రోడ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్యలేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు.వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమ్రత్ మహోత్సవాల పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో, విద్యార్థుల్లో,యువతలో దేశభక్తిని మరోసారి తట్టి లేపుతున్నారని తెలిపారు. జాతీయతా, జాతి సమగ్రత కోసం మోడీ రాజీలేని పోరాటం చేస్తున్నారని, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు అర్బన్, రూరల్ రాయపర్తి మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,రచ్చ కుమార్, మోడపల్లి సోమన్న, 15వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్, జలగం రవి, విజయ్ కుమార్, వినయ్ శర్మ సాయిని రవి, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, సురేష్, గణేష్, రవి తేజ, సాయిని రవి, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కల్పించడమే కమ్యూనిటీ ప్రొగ్రాం ఉద్దేశం : సీఐ బాబురావు

నవతెలంగాణ-బయ్యారం



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని పంది పంపుల గ్రామములో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ప్రొగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ బాబురావు మాట్లాడుతూ యువకులు, సంఘ విద్రోహ శక్తులకు సహకరించ వద్దని పోలీసులు యువతకు, ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. యువత మరియు ప్రజలతో మాట్లాడినప్పుడు వారి గ్రామంలోని యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు సంబంధించిన సలహాలు ఇవ్వడంతో పాటు, స్థానికంగా ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలు తెలపడంతో సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఎలాంటి సమస్య ఉన్న చట్టపరిధిలో పరిష్కరించడం జరుగుతుందని, అదే విధంగా ఇతర సమస్యలేమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడమే పోలీసులు ధ్యేయమన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. యువత, ప్రజలు అసాంఘిక శక్తులకు సహకరించవద్దన్నారు. సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, ఓటీపీ వివరాలను చెప్పవద్దన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వారు వస్తే ఆశ్రయం ఇవ్వద్దన్నారు. మావోయిస్టుల ప్రలోభాలకు ఆకర్షితులు కావద్దన్నారు. ఈ సందర్భంగా యువతకు వాలీబాల్ కిట్స్‌ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా యాకయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన ఇల్లబెల్లి యాకయ్యను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపకులు బిఎన్ రమేష్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ధ్యేయంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఏ బి సి డి వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికునికి అండగా నిలిచిన సీఐటీయూ కార్మికులు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రానికి చెందిన సిఐటియు గ్రామపంచాయతీ కార్మికుడు,గ్రామ కారోబార్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి అమ్మ ఎడవెళ్ళి కౌసల్య(80) శనివారం సాయంత్రం మరణించగా విషయం తెలుసుకున్న మండల తోటి సిఐటియు కార్మికులు ఆదివారం రోజు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలుళర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సిఐటియు మండల అధ్యక్షుడు బస్వ రామచందర్ అధ్వర్యంలో వెంకన్న కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,గ్రామ పంచాయతీ కార్మికులు ఉప్పలయ్య, పరిశరాములు, ఐలయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ వేడుకలు






నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తొర్రూర్ మండలంలోని కొత్తూరు గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు బోనం ఎత్తారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తెలంగాణ ప్రజలు అత్యంత గొప్పగా నిర్వహించే ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం పెద్ద ఎత్తున పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, అలంకరించిన బోనాలు చిన్నారి ఆడబిడ్డలు వైభవంగా నిర్వహించి. పాశ్చాత్య సంస్కృతికి భిన్నంగా భారతీయ సంస్కృతి భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి, ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్, ఈ జీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ఇస్సాంపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గూడూర్, గోళ్ళగుడేం, చంద్రుగూడేంలో బోనాలు నిర్వహించే వారు ముత్యాలమ్మ తల్లి ఘనంగా బోనం మొక్కులు చెల్లించారు. శివసత్తుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గూడూరు చంద్రగూడెం ప్రాంతాలలో ముత్యాలమ్మ గుడిలా వద్ద గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ నునావత్ రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామి, ఉప సర్పంచ్ సంపత్ నాయకులు మల్లేష్, శ్రీనివాస్, ప్రభాకర్‌లు ముఖ్య నాయకులు మోక్కులు చెల్లించారు. మండలంలోని వివిధ గ్రామాలలో కూడా బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.

గార్ల : మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గాంచిన బోనాల పండుగ వేడుకలను వేడుకల సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా తయారుచేసిన తీర్థ ప్రసాదాలను బోనాలతో ఎత్తుకొని గ్రామంలో ప్రదర్శన నిర్వహించి గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు పంటలు సమృద్ధిగా పండాలని, పిల్ల పాపలు చల్లగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ్ గ్రామంలో ఐక్యతను కొనసాగిస్తూ తెలంగాణ సంప్రదాయాన్ని కాపాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిలు, వి.వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, పాపయ్య, సురేష్, కొండయ్య, ఎల్లయ్య,వీరభద్రం, లాలు,మాజీ ఎంపిటీసి పద్మ, యం. నాగమణి,యువతి, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండలంలోని కొరిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ, మైసమ్మ అమ్మవార్లకు భక్తులు ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. ఉదయం నుంచి మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పిండివంటలతో పాటు పాయసం తయారు చేసి, బోనాన్ని ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయాల వరకు కాలినడకన బయలుదేరారు. ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

నర్సింహులపేట : మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామంలో ఆదివారం. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంగరం



గ వైభవంగా బోనాల పండుగను గ్రామ ప్రజలు అందరు కలిసి జరుపుకున్నారు. బోనాల పండుగ శ్రావణ మాసంలో జయపురం గ్రామాలో జరుపుకోవడం ఈగ్రామంలో విశేషం. గ్రామ బొడ్రాయి వద్ద ఉదయం పూజలు, అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలను, గ్రామాల్లో గ్రామదేవతలు దుర్గమ్మ, ఎల్లమ్మ పోశమ్మ, మైస్మమ్మ, నల్లపోచమ్మ, కట్టమైసమ్మ పెద్దమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, మారెమ్మ పోలేరమ్మలను గ్రామాలల్లో భక్తులు దేవాలయల్లో ప్రత్యేక పూజలు చేశారు. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడమే బోనం. వండిన అన్నంతో పాటు పాలు, బెల్లం, కొన్ని మార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. గ్రామాలో గ్రామదేవతల ఆలయాలన్నీ మామిడి కొమ్మలు, అరటి మండలు, దీపాల కాంతులతో అలంకరిస్తారు. అమ్మవారికి బోనం వండడానికి ఎక్కువగా మట్టి కుండలే వాడుతుంటారు. కొత్తకుండను తెచ్చి, కట్టెల పొయ్యి మీద బోనం వండడం ఆనవాయితీ. బోనం వండిన తరువాత బోనం కుండను శుభ్రం చేసి సున్నం రాసి, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. తరువాత బోనం కుండ మీద దీపం కంచుడు పెట్టి దాని చుట్టూ పూలమాలను అలకరించి వేప కొమ్మలను బోనానికి పెడతారు.మహిళలు




ఉరేంగింపుగా తీసుకువచ్చిన బోనాన్ని దేవాలయ ప్రాంగణం ముందు రాసిగా పోస్తారు. దాన్నే రతి అని పిలుస్తారు. రతి మీద కుంకుమ, పసుపు చల్లి అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కులు, ముడుపులు చెల్లించుకుంటారు. సాయంత్రం మహిళలంతా కలిసి బోనాలను ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో, డీజియుతో బొడ్రాయి చుట్టూ తిరిగి గ్రామ దేవతకు పూజలు చేసినారు. ఈ సంవత్సరం బోనాల పండుగ చాలా ఆనందంగా ఉంది అంటూ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, దాస్ రోజు వెంకటేశ్వర్లు, నరసయ్య, మెరుగు శంకర్, మండల కేంద్రంలో బోనాలు సందర్భంగా ఎలాంటి సమస్యలు జరగకుండా స్థానిక ఎస్సై సతీష్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీక

మహిళలతో కలిసి బోనమెత్తిన మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో జరిగిన బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలకుర్తిలో బోనాల పండుగలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి మహిళలతో కలిసి బోనమెత్తారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ గుడిలో మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తిలో ఎన్నడూ జరగనంత అభివద్ది జరిగిందని ప్రజలకు వివరించారు.పాలకుర్తి కి చారిత్రక, ఉద్యమ, సాహిత్య చరిత్ర వుందని, అదే స్ఫూర్తితో పాలకుర్తిని టూరిజం హబ్ గా తీర్చి దిద్దేందుకు పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పాలకుర్తి ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి అభివృద్ధికి రెండు లక్షలు విరాళం అందిస్తా

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం పాలకుర్తిలో జరిగిన బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి బోనమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు వెన్నంటి ఉండాలని కోరారు. పాలకుర్తిలో గల ఎస్సీ కాలనీలో ఉన్న పోచమ్మ గుడి ఆలయ అభివృద్ధికి రెండు లక్షలు విరాళం అందిస్తానని తెలిపారు. పోచమ్మ పండుగ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బొమ్మగాని మానస భాస్కర్, నాయకులు గాదెపాక భాస్కర్, బైరు భార్గవ్, గడ్డం యాక సోమయ్య, బైకానీ ఐలేష్, లావుడియా భాస్కర్, బానోత్ రమేష్ నాయక్, చక్రాల రఘు, గంగు కష్ణమూర్తి, పుష్పలీల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-కొత్తగూడ



తెలంగాణ సీఎం కేసీఆర్ నిరుపేదలకు అండగా నిలుస్తూ అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు అన్నారు. మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన బోడ దేవేందర్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో 1,25,000 సీఎం సహాయనిధి మంజూరు కావడంతో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, బీఆర్ఎస్ మండలాధికార ప్రతినిధి జవహర్లాల్ నెహ్రూ, గుంజేడు సర్పంచ్ అజ్మీరా రజిత రమేష్ నాయక్, పరమేష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దోచుకునే పాలనకు స్వస్తి పలకాలి : కేఏ పాల్

నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో ప్రజలను దోచుకునే పాలనకు స్వస్తి పలుకాలాన్ని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజాశాంతి పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. హెూటల్లో చాయ్ తాగుతూ ప్రజలతో చిట్ చాట్ చేశారు. బిజెపి బీఆర్ఎస్‌లు బి పార్టీ లేనన్నారు. ప్రజలకు శాంతి అభివృద్ధి కావాలంటే ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి రావాలని, అధికారంలోకి వచ్చాక రైతు బంధు రూ.20000, పెన్షన్లు డబుల్ చేస్తానన్నారు.

ఘనంగా తీజ్ పండుగ

నవతెలంగాణ-గార్ల

గిరిజన సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తున్న తీజ్ పండుగ ముగింపు వేడుకలు మండలంలోని గార్ల, పినిరెడ్డిగూడెం,చిన్న కిష్టాపురం, పెద్ద కిష్టాపురం,మర్రిగూడెం, పుల్లూరు, బిఆర్ ఎన్ తండా, వెంకటాపురం, డాక్యతండా, కోట్యానాయక్ తండాలలో ఆదివారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ప్రత్యేకంగా తయారుచేసిన దేవుని గుండా రాలలో గోధుమలను నానబెట్టిన బుట్టలలో ఉన్న గోధుమ నారును గిరిజన పెళ్లి కాని యువతులు ముగింపుగా బుట్టలను చేత పట్టుకొని గ్రామముల లో నృత్యాలు చేస్తూ చెరువులలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అయా సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్,నూనావత్ జ్యోతి, జి.రుక్మిణీ, కుంతీ, బి.బుజ్జీ,యం.జ్యోతి, బి.ప్రవళ్లీక, కమిలి, బి.భారతీ,బి.శ్రీను పాల్గొన్నారు.



శివాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే రూ లక్ష విరాళం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేట శ్రీకాశీ విశ్వేశ్వర శివాలయం అభివృద్ధికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూ.1లక్ష నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, ఎంపీటీసీ బండారి రజితచేరాలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దేవాలయ చైర్మెన్ చిర్ర రమేష్, కమిటీ సభ్యులు తోకల మల్లారెడ్డి, గుర్రాల శ్రీకాంత్, పొన్నోజు శ్రీనివాస్, కృష్ణాది రమేష్, కృష్ణాది రాజేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ తదితరులున్నారు.

బూర సురేందర్‌కు క్లాస్‌మేట్స్ సన్మానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ భీమారంకు చెందిన బూర సురేందర్‌గౌడ్ ఇటీవల సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా తన క్లాస్‌మేట్స్ బూర సురేందర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించి మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి క్లాస్‌మేట్స్ బొక్క కుమార్, శీలం పార్థసారధి, పోస్ట్ నరేందర్, పుట్ట రవి, ఆరెపల్లి పవన్, మేకల రమేష్, గౌరిశెట్టి శ్రీనివాస్, గంట సత్యం, రాజిరెడ్డి, ఈసూఫ్, గంట రామక్రిష్ణ, మ్యాక వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పై పట్టింపు లేని స్థానిక ఎమ్మెల్యే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్ లో బిజెపి డివిజన్ అధ్యక్షులు వెన్నపురెడ్డి జగన్ రెడ్డి అధ్వర్యంలో సమ్మయ్య నగర్లోనీ జరిగిన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికి తిరుగుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలోనీ కేంద్ర ప్రభుత్వం నిధులతో గడిచిన 9 సంవత్సరాలలో వరంగల్ మహానగరంలో చేసిన అభివద్ధి పనులను మరియు మోడీ గారి ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశపెట్టిన అభివధి పనులను తెలియజేస్తూ, కరపత్రాలు పంచుతూ బీజేపీకి మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, జిల్లా నాయకులు నర్సింహ, కొంక హరిబాబు, పవన్, పద్మ మహేందర్, శ్రీకాంత్, గౌతం, శ్యాం, రవితేజ, మరియు స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు రక్షణ

నవతెలంగాణ-చెన్నారావు పేట



ముమ్మాటికీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు రక్షణ ఉంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామంలో నాటు వేస్తున్న రైతు కూలీల వద్దకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలోమండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,సర్పంచ్ తప్పెట రమేష్,సర్పంచ్ తూటి పావని రమేష్,ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్, మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మైనారిటీలకు వ్యతిరేకం అనేది అపోహ

నవతెలంగాణ-కాశిబుగ్గ

బిజెపి మైనారిటీలకు వ్యతిరేకం అనేది ఒక అపోహ మాత్రమేనని, ముస్లింల సంక్షేమం అభివద్ధి కోసం పార్టీ ఎంతో కషి చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. ఆదివారం 35వ డివిజన్ నుండి ఇనుముల అజయ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మైనారిటీలు బిజెపిలో చేరగా ప్రదీప్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన దక్షిత పట్ల, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బిజెపిలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్ నాయకులు కొల్లూరు యోగానంద్, కందిమళ్ల మహేష్, కోమాకుల నాగరాజు, గోకె వెంకటేష్, చిలుసాని సోమేశ్వర్, ఆకుతోట రాజు,పుప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మునిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కరుణాకర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి మునిపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నద్దునూరి కరుణాకర్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రమేష్, కార్పోరేటర్ దివ్యరాణి రాజునాయక్, డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, ఆత్మ డైరెక్టర్ మ్యాదరి దేవేంద్రలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కరుణాకర్ వెంట 65వ డివిజన్ సీనియర్ నాయకులు వేల్పుల నారాయణ, దామెర సాగర్, ఎల్లమ్మ, శోభ, యూత్ నాయకులు సాంబరాజు, విక్రమ్, నవీన్, సుమన్, నితీష్, హరీష్, రాజు, రాము, రాజేష్, కుమార్, కరీం, చోటహేసేన్, కష్ణవేణి, ఐలక్క, పవన్, రాకేష్, సునీతతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల పాలిట శాపంగా మరిన మోటారు దొంగలు

నవతెలంగాణ-ఆత్మకూర్

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో పొలాల వద్ద మోటారులు దొంగ తనానికి గురి కావటంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలోని నీరుకుళ్ల క్రాస్ వద్ద చెక్ డ్యామ్ లో ఉన్న మోటారులను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పైపు కట్ చేసి ఎత్తుకెళ్లారు. ఆదివారం పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లి చూడగా మోటారు దొంగగతనానికి గురి కావటంతో రైతులు ఒక్కసారిగా కంగుతున్నారు. నిన్నటి వరకు పొలాలకు నీళ్లు పెట్టగా మర్నాడే మోటారు మాయం కావటంతో రైతులు దిగాలుతో రోదించారు. 50 వేల నష్టం జరిగిందని రైతులు పేర్కొన్నారు. జాతీయ రహదారి కి దగ్గరగా ఉండటంతో దొంగలు సులువుగా మోటారు ఎత్తుకెళ్లారు. గతంలో మోటారులు, కరెంట్ వైర్లు ఎత్తుకెళ్లిన సంఘటనలు ఉన్నాయి. జాతీయ రహదారిపై నీరుకుళ్ల, కటాక్షపూర్, ఆత్మకూరు, గుడెప్పడు జంక్షన్ లలో సిసి కెమెరాలు ఉన్నాయి. పోలీసులు చొరవ తీసుకొని సిసి కెమెరాల ఆధారంగా దొంగలను గుర్తించి తమకు న్యాయం చేయాలని రైతులు పలకల బుచ్చిరెడ్డి, రేవురి రాజిరెడ్డి, కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, కోమండ్ల చంద్ర రెడ్డి, కరివేద మహేందర్ రెడ్డి వేడుకుంటున్నారు.

తాత్కాలిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యుత్ శాఖలో ఎన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అన్మ్యాన్ (తాత్కాలిక) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా నాయకుడు వరుణ్ కోరారు. ఆదివారం నగరంలో జరిగిన బీఎంఎస్ రాష్ట్ర మహాసభలో వరుణ్ అన్మ్యాన్‌కార్మికుల సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి కషిచేస్తామని అధికారులతో మాట్లాడతామని బీఎంఎస్ నాయకులు హామీ ఇచ్చినట్లు వరుణ్ తెలిపారు. జిల్లాలో అనేక మంది విద్యుధ్ఘాతంతో ప్రాణాలు కోల్పోయినా పట్టించుకునేవారు లేరని తమను ఆదుకోవాలని వరుణ్ కోరాడు. వరుణ్ పాటు కార్మికులు రాజు, కర్ణాకర్, లక్ష్మణ్, కిరణ్, అరుణ్, అర్జున్, వెంకటేష్, సురేష్ ఉన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందజేయడమే ధర్మం: ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందజేయడమే మానవ ధర్మమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 56వ డివిజన్ పరిధి వరద బాదితులకు బాలవికాస, అమేజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వరదబాదితులకు నిత్యావసర సరకుల కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతికి అందరు సమానమేనని ప్రకృతి కన్నెర్ర జేస్తే పేద, ధనిక, మద్య తరగతి అన్న బేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుందన్నారు. అలాంటి సమయంలో సర్వం కోల్పోయిన వరద బాదితులకు ఆపన్నహస్తం అందజేసి ఆదుకోవడమే మానవ ధర్మమన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంబవించినప్పుడు దాతలు ముందుకు వచ్చి బాదితులకు అండగా నిలిచి శక్తిమేరకు సహాయ, సహకారాలు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, కార్పొరేటర్ సునీల్ కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ మణీంద్రనాథ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంజెబిపి విద్యార్థిని కొట్టి గాయపరిచిన తోటి విద్యార్థి



పేరెంట్స్ విజిటింగ్ లో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

ప్రిన్సిపాల్ పై తల్లిదండ్రుల ఆగ్రహం

విద్యార్థిని కొట్టి చంపిన పట్టించుకోరా అని ఆగ్రహం

గురుకుల పాఠశాల ముందు విద్యార్థి తల్లిదండ్రుల ధర్నా

గాయపరిచిన విద్యార్థి టి సి ఇచ్చి పంపిస్తామని ప్రిన్సిపాల్ హామీ

నవతెలంగాణ- శాయంపేట

విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి తమ పిల్లలను గురుకుల పాఠశాలకు పంపిస్తే ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడం, వారి నిర్లక్ష్య ధోరణి వల్ల ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి పై తోటి విద్యార్థిని కొరికి, గిచ్చుతూ గాయపరిచాడు. రెండో ఆదివారం విజిటింగ్ కు వచ్చిన తల్లిదండ్రులకు తమ కుమారుడి ఒంటినిండా గాట్లు, గాయాలు ఉండడంతో ప్రశ్నించగా అసలు విషయం బయటపెట్టాడు. దీంతో అక్కడే ఉన్న తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ను నిలదీశారు. పాఠశాల ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. గాయపరిచిన విద్యార్థిని టి సి ఇచ్చి పంపిస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే... శాయంపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి గురుకుల పాఠశాలలో 480 మంది విద్యార్థులు ఉండగా, మంగపేట గురుకుల పాఠశాల ఆరు నుండి ఎనిమిదో తరగతి విద్యార్థులు 240 మంది విద్యార్థులకు ఇదే పాఠశాలలో వసతి సమకూర్చారు. మొత్తంగా 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా అరకొర వసతుల మధ్య, సమస్యల వలయంలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. రేగొండ మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన కర్రే అశోక్ సువర్ణ దంపతులు ఇదే పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న తమ కుమారుడు అభిలాష్ కు ఎలర్జీ రావడంతో పాఠశాల నుంచి తీసుకెళ్లి చికిత్స జరిపించి సోమవారం పాఠశాలలో చేర్పించారు. రెండవ ఆదివారం తల్లిదండ్రులకు విజిటింగ్ ఉండడంతో తమ కుమారుడిని చూడడానికి తల్లిదండ్రులు వచ్చారు. అతని ముఖంపై గాట్లు, కొరికిన గుర్తులు ఉండడంతో తల్లిదండ్రులు ప్రశ్నించగా ఆటలలో కిందపడడంతో గాయాలయ్యాయని విద్యార్థి తెలిపాడు. అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల వద్దకు తీసుకెళ్లి వారిని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విద్యార్థి అభిలాష్ ను బుజ్జగించి అడగగా పాఠశాలలో ప్రతిరోజు రాత్రి పడుకునే ప్లేస్ లో నేను పడుకోగా ఇద్దరు విద్యార్థులకు ఎలర్జీ వచ్చిందని, దీంతో తోటి విద్యార్థి రేవంత్ ఇక్కడ ఎందుకు పండుకుంటున్నావని, తన వాచ్ ఎందుకు ఖరాబ్ చేస్తావని ప్రశ్నిస్తూ మంగళవారం రాత్రి తనపై దాడి చేసి కొరుకుతూ, గిచ్చుతూ కొట్టి గాయపరిచాడని తెలిపారు. దీంతో ఆగ్రహం చెందిన తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమార్ ను నిలదీశారు. తన కుమారుని కొట్టి చంపిన ఇంతేనా అని మండిపడ్డారు. ఇప్పటివరకు తమకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహించారు. అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల మెట్లపై బైఠాయించి ధర్నా చేపట్టారు. చివరికి మిగతా విద్యార్థుల తల్లిదండ్రులను తన ఛాంబర్ లోకి పిలిపించి ప్రిన్సిపాల్ మాట్లాడారు. అభిలాష్ పై ఒకే విద్యార్థి దాడి చేయలేదని నలుగురైదురు విద్యార్థులు కలిసి నోట్లో గుడ్డలు కుక్కి హెూమో సెక్స్ చేసి ఉంటారని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కూడా పాఠశాలలో ఇదే తరహాలో సంఘటనలు జరిగాయని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన విద్యార్థులను పాఠశాల నుండి టి సి ఇచ్చి పంపించి వేయాలని, లేనట్లయితే మరి ఎంతో మంది విద్యార్థులు బలైపోతారని వాపోయారు. ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ దీనిపై స్పందించి రేవంత్ తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థికి టీసి ఇచ్చి పాఠశాల నుండి పంపించి వేస్తానని హామీ ఇచ్చారు. గాయపడిన అభిలాష్, అతని తల్లి సువర్ణను, పాఠశాల ఏఎన్ఎం ను కారులో చికిత్స నిమిత్తం హనుమకొండ ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటన జరుగుతుండగానే పాఠశాల డార్మెటరి నుండి మణికంఠ అనే విద్యార్థి బాదం పాలు తాగి సీసాను కిందికి వదిలివేయడంతో క్రింద కూర్చున్న విద్యార్థి జస్వంత్ పై బాటిల్ పడి తలకు గాయమైంది. దీంతో అతడికి రక్తస్రావం కావడంతో ఉపాధ్యాయులు కారులో అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలతో పాఠశాల ప్రాంగణం గందరగోళ వాతావరణంలోకి మారింది. పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, దీనికి ఉపాధ్యాయులే నైతిక బాధ్యత వహించాలని తల్లిదండ్రులు పేర్కొనడం గమనార్హం. తల్లిదండ్రులకు విజిటింగ్ ఉండడంతోనే ఈ విషయం వెలుగు చూసిందని, లేనట్లయితే విద్యార్థి పై దాడి విషయం వెలుగులోకి వచ్చేది కాదని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

టీఎస్ఆర్‌జేసీ ప్రహరీ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

బాలికలకు తప్పని ఆకతాయిల వేదింపులు

ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్

బుల్లెట్ బండ్లతో పెద్ద పెద్ద శబ్దాలు

రక్షణ కల్పించాలని తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల జూనియర్ కళాశాల (టీఎస్ఆర్‌జేసీ) ప్రహరి గోడ నిర్మాణం కూలి బాలికలకు రక్షణ లేకుండా పోయిందని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల క్రితం కురిసిన బారీ వర్షాలతో బాలికల గురకుల వసతి గృహం సమీపంలోని ప్రహరి గోడ కూలిపోయింది. నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. హసన్‌పర్తి కిట్స్ కళాశాల నుంచి అంబాల ప్రధాన రహదారితో పాటు అంబాల క్రాసు రోడ్డు నుంచి హసన్‌పర్తి పద్మశాలి కాలనీకి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు సమీపంలోనే బాలికల గురుకుల కళాశాల ప్రహరి గోడ కూలింది. దీంతో ఆ చుట్టు పక్కల రాత్రి వేళలో జన సంచారం లేకపోవడంతో ఆకతాయిల వేదింపులు ఎక్కువైనట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు. కళాశాల వసతి గృహంలో చదువుకునే బాలికలకు కంటి మీద కునుకు లేకుండా, చదువు మీద ద్యాస లేక నానా యాతనలు పడుతూ భయంభయంగా గడుపుతున్నారని బాలికలు వాపోతున్నారు. కొంతమంది ఆకతాయిలు పట్టపగలే ప్రహరి గోడ సమీపంలోనే ఆకతాయిలు మలమూత్ర విసర్జనలు చేస్తూ వికృత చేష్టలకు పాల్పడుతూ జూగుప్సాకరంగా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత సొసైటీ అధికారులు, కళాశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవచూపి హసన్‌పర్తి టీఎస్ఆర్‌జేసీ బాలికల వసతి గృహం ప్రహరి గోడ నిర్మాణం చేపట్టి బాలికలకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి ప్రహరి గోడ నిర్మాణం చేపట్టకపోతే జరిగే నష్టం జరిగిన తరువాత ఎలాంటి ప్రయోజనం ఉండదని నష్టం జరగక ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రతి ఆదివారం పది గంటలకు పది నిమిషాలు కేటాయిద్దాం

నవతెలంగాణ-మట్టెవాడ

మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తలపెట్టిన ప్రతి ఆదివారం 10 గంటల 10 నిమిషాల కార్యక్రమంలో డివిజన్ లోని ప్రజలందరూ పాల్గొనాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఆదివారం ఉర్సు ప్రతాప్ నగర్ లో మలేరియా సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి నీటిని పారబోసినారు. నిలువ ఉన్న నీటి ద్వారా దోమలు పెరిగి ఇళ్లలో వ్యాధులను వ్యాపింప చేస్తాయని, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటింటికి అందిస్తూ తలుపులకు స్టిక్కర్ అతికించి అవగాహన కల్పించినారు. మలేరియా సిబ్బందితో డ్రైన్ లో నీరు నిల్వ ఉన్న చోట స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలంటే డివిజన్ లోని ప్రజలు నేటి గుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారంలో రెండు రోజులు మన పరిసరాలను శుభ్రంగా ఎంచుకునేందుకు కొంత సమయం కేటాయించాలని అన్నారు. రోగాల వ్యాప్తికి దోమలు ప్రధాన కారణం కనుక దోమల వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తద్వారా డివిజన్ ను ఆరోగ్యంగా ఉంచుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ ,హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, అర్ పి పసునుటి సంధ్య, సుజాత ,సిబ్బంది ,ప్రదీప్, కిరణ్, సరితలు ఉన్నారు.

అలంకానిపేటలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

నవతెలంగాణ -నెక్కొండ



మండలంలోని అలంకానిపేటలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలను గ్రామస్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అనంత మాదాసు అనంతలక్ష్మి రవి, మహిళలు, ఆడపడుచులు పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు. పోచమ్మ ఆలయం చుట్టూ పరిసరాలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చదును చేసి విద్యుత్ అలంకరణ తదితర ఏర్పాట్లను చేశారు. వేడుకల్లో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సోమయ్య , ఉప సర్పంచ్ గుంటుక నరసయ్య యూత్ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను నమ్మద్దు కాంగ్రెస్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను, ప్రతి వ్యూహాలను నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభయాహస్తమని పేదల జీవితాల్లో వెలుగులో నింపే దిశగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, బిఆర్ఎస్ ను నమ్మద్దు. కాంగ్రెస్ ను గెలిపించాలని అన్నారు. ప్రజల సంక్షేమ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాబోయే ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో ఇనుగాల వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిసిసి మాజీ కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి మలహల్రావు, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు పర్నం మల్లారెడ్డి, నడికూడ మండలఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ నాకే ఇవ్వాలి



నవతెలంగాణ-కమలాపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున టికెట్‌ను కేటాయించాలని జమ్మికుంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. గత 38 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలను పరిష్కరించుకుంటూ, ప్రజల మన్ననలు పొందుతున్న తనకి హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, కోరారు. తెలంగాణ రాష్ట్రం సాధన కొరకు ఆనాడు పోరాటంలో రాత్రి, పగలు అనకుండా అనేక రకాల ధర్నా, రాస్తారోకో, రైల్‌రోకోలలో పాల్గొని తనవంతు పోరాటం చేసిన తనకు టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో ఏపార్టీలో ఎవరు నిలబడినా తాను గెలిచి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేస్తానని తెలిపారు. ఈకార్య క్రమంలో మున్నూరుకాపు కులస్తులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మరణం సమాజానికి తీరని లోటు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రజల బాధలను తన పాటల ద్వారా తెలుపుతూ సమాజాన్ని చైతన్య పరుస్తూ ముందుకు వెళుతున్న ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణం సమాజానికి తీరనిలోటని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గ జేఏసీ మిత్రమండలి ప్రతినిధి డాక్టర్ కొణతం కష్ణ అధ్యక్షతన ప్రజా గాయకుడు గద్దర్ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ స్వర్ణలత భాస్కర్ మాట్లాడుతూ గద్దర్ తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి శ్వాస వరకు పేదల వైపు నిలిచారని అన్నారు. ఐఎఫ్టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ మాట్లాడుతూ గద్దర్ కార్మికుల, రైతుల, పేదల పక్షపాతి అని అన్నారు. దోపిడీ లేని సమాజం రావాలని తన పాటల ద్వారా సమాజాన్ని జాగతం చేసిన గద్దర్ మరణం తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ఉదయ్ సింగ్, గంగుల ప్రణయ్, నాగరాజు గౌడ్, రమేష్, చింత కష్ణ, పద్మా గంగాధర్, జంగం రాజనర్సయ్య, అమత బిక్షపతి, రాజేందర్, దినేష్, హరి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని బోజర్వు గ్రామానికి చెందిన బిజెపి బూత్ కమిటీ సభ్యుడు ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన బోయిని రవీందర్ యాదవ్ కుటుంబాన్ని ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోస్తా కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకుడు నూకల కష్ణ యాదవ్, బండి దూడయ్య, మాలోతు వీరమ్మ, రాజు, మౌనిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన జనగాం వీరయ్య వరంగల్ లో ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందిన నిమిత్తం తదుపరి ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న క్రమం లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకుడు వర్ధినేని పాపారావు తల్లి గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులో హాస్పటల్ చికిత్స పొంది స్వగ్రామానికి వచ్చిన నేపథ్యం లో ఆమెను పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్, టౌన్ అధ్యక్షులు రామచందర్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, బూత్ కన్వీనర్ పోగుల శంకర్, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, కిసాన్ సెల్ మండల నాయకులు సురేందర్ రావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కు కాంగ్రెస్ నేత పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లు గ్రామ మాజీ సర్పంచ్ బుక్క కుమార స్వామి తల్లి యాదమ్మ ఆదివారం మతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, రిటైర్డ్ సిపి కేఆర్ నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,వర్ధన్నపేట సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, ఏనుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు గిద్దే దయాకర్ రెడ్డి, మండల నాయకులు కష్ణ మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, బిక్షపతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాంకాళి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్, సోమారం ఎంపీటీసీ లావుడియా సరోజన, శ్రీనగర్ అధ్యక్షులు రామారావు, మాల్య తండా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల నాయకులు బోట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.